
బాగ్‌అంబర్‌పేటలో గణేష్ వేడుకల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


బాగ్‌అంబర్‌పేటలో అన్నదానంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్


గణేష్ వేడుకల్లో కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్



ఛే నంబరు చౌరస్తాలో స్వాగత వేదికపై ఎడ్ల సుధకర్‌రెడ్డి తదితరులు

నిమజ్జనం.. శోభాయమానం

ముషీరాబాద్: ట్యాంక్‌బండ్‌పై శోభాయమానంగా వినాయక నిమజ్జనం ఉదయం 7గంటల నుంచే ప్రారంభమైంది. జంట నగరాల నుంచి ట్యాంక్‌బండ్ పైకి భారీ గణనాథులు తరలివచ్చాయి. ట్యాంక్‌బండ్ పై గణేష్ నిమజ్జనానికి 13క్రేన్లు ఏర్పాటు చేశారు. గత సంవత్సరం తో పోల్చుకుంటే భారీ గణనాథులు మధ్యాహ్నం వరకే చేరుకున్నాయి. ఉదయం కొద్ది సేపు 9వ నెంబర్ క్రేన్ పని చేయకపోవడం వల్ల మండప నిర్వాహకులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన 13 క్రేన్ల ద్వారా 2387 విగ్రహాలు నిమజ్జనం చేశారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో కురిసిన భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. 13వ నెంబర్ క్రేన్ వద్ద బాలాపూర్ గణేశుడు 4.15 నిమిషాలకు నిమజ్జనం చేశారు. బాలాపూర్ గణపతిని చూడడానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ట్యాంక్‌బండ్ పై నిమజ్జనాన్ని చూడడానికి వచ్చే భక్తులకు మంచినీటి సౌకర్యం కోసం ప్రత్యేకంగా మూడు క్యాంపులు ఏర్పాటు చేసి భక్తులకు ఉచితంగా మంచినీటి సరఫరా చేశారు. జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది రోడ్డుపై పేరుకుపోయిన నిమజ్జనం వ్యర్థాలను తొలగించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ కమాండ్ కంట్రోల్ ద్వారా పోలీసులు మైకుల ద్వారా భక్తులకు సూచనలు చేశారు. ట్యాంక్ బండు పైకి నిమజ్జన కార్యక్రమానికి వచ్చిన గణనాథుల్లో వేంకటేశ్వర స్వామి రూపంలో ఉన్న గణనాథుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులను సరఫరా చేశారు.


భోలక్‌పూర్‌లో పూజలు నిర్వహిస్తున్న రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా


ట్యాంక్‌బండ్‌పై ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన వేంకటేశ్వరస్వామి రూపంలో..


నల్లకుంట శ్రీజా భక్తమండలి గణేశుడు


ట్యాంక్‌బండ్‌పై భక్తులకు ఉచిత మంచినీటి సరఫరా చేస్తున్న సిబ్బంది


అంబర్‌పేటలో స్వాగత వేదికపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి


బ్రాహ్మణ హాస్టల్ లేన్ నుంచి..


తురబ్‌నగర్‌లో జై గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


ఫీవర్ ఆసుపత్రి బస్ స్టాప్ వద్ద ..


ఫీవర్ చౌరస్తా వద్ద ..


పూజలో పాల్గొన్న రీజినల్ పాస్‌పోర్టు అధికారి దాసరి బాలయ్య, ఎంఎన్ శ్రీనివాస్‌రావు


విగ్రహాలకు స్వాగతం తెలుపుతున్న జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు


బురుజుగల్లీలో గణేష్ పల్లకిసేవలో మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిరెడ్డి


గోల్నాకలో వేలంలో గణేష్ లడ్డ దక్కించుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సంతోష్


జైస్వాల్ గార్డెన్‌లో గణేష్ వేడుకల్లో స్థానికులు


వివేకనగర్‌లో రూ.2.41లక్షలకు లడ్డూను దక్కించుకున్న విశాల్


గాంధీనగర్ యపవజనసంఘంలో..


రాంనగర్ నుంచి ట్యాంక్‌బండ్‌కు నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు


ముషీరాబాద్ చౌరస్తా నుంచి..


ఇసామియాబజార్‌లో..


సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు..


బర్కత్‌పుర రాఘవేంద్ర స్వామి మఠం వద్ద ..


స్వాగత వేదిక వద్ద..

క్లుప్తంగా

కొత్త మనోహర్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

కాచిగూడ: నిజాయితీగల రాజకీయనాయకుడు, సమాజ సేవకుడైన కొత్త మనోహర్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని హైదరాబాద్ రైటర్స్ అండ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. సూర్యప్రకాష్ కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. గురువారం నారాయణగూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కొత్త మనోహర్ రెడ్డి లాంటి నాయకుల ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. పార్టీ బలోపేతానికి, పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీలనుప్రజల్లోకి తీసుకెళ్లడంలో, పార్టీకి మంచిపేరు తీసుకురావడంలో కొత్త మనోహర్ రెడ్డి లాంటి నాయకుల అవసరం ఉందన్నారు

వైభవంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి కల్యాణం


స్వామివారి కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, చైర్మన్

చిక్కడపల్లి : ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో గణపతి స్వామివారి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి శ్రీ ఉమామహేశ్వరస్వామివారి కల్యాణం కనుల పండువగా జరిగింది. తొలుతగా శ్రీ అనంతపద్మనాభ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ పూజలు రాధాకృష్ణశర్మ ఆధ్వర్యంలో జరిగాయి. ఎమ్మెల్యే ముఠాగోపాల్, చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

కాచిగూడ: నా శరీరాన్ని చంపగలవేమోకానీ.. ఆశయాన్ని కాదు అని పరాయిపాలన నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు పోరాడి ఉరికంబం ఎక్కి ప్రజల్లో స్వాతంత్ర్యకాంక్షను రగిల్చిన భరతమాత ముద్దుబిడ్డ భగత్‌సింగ్ అని శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సింకారు శివాజీ అన్నారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా గురువారం నారాయణగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్‌కు భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రాజ్యాధికారంతోనే దళిత, బహుజనుల అభివృద్ధి

కాచిగూడ: రాజ్యాధికారంతోనే దళిత, బహుజనుల అభివృద్ధి సాధ్యమవుతుందని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు. శుక్రవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ సామాజిక న్యాయం అందాలంటే, రాజ్యాంగ ఫలాలు సమాజంలో ప్రతి పౌరుడికి చేరాలంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.

భోలక్‌పూర్‌లో లడ్డూ రూ.5.68 లక్షలు


ముషీరాబాద్: భోలక్‌పూర్ హౌస్ వద్ద శ్రీ సిద్ధి వినాయక భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడ లడ్డూను గురువారం వేలం నిర్వహించారు. రామంతాపూర్‌కు చెందిన ప్రభుత్వ ఉద్యోగి గౌతమిగౌడ్ రూ.5.68 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు.

ఇళ్ల పట్టాల విషయంలో కలిసి కట్టుగా ముందుకు రావాలి

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

పద్మారావునగర్: సికింద్రాబాద్ రాణిగంజ్ కస్తూర్బానగర్ బస్తీలో ఇళ్ల పట్టాల సమస్య విషయంలో స్థానికులు కలిసి కట్టుగా ముందుకు వస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం ఆయన బస్తీలో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. తన హయాంలో బస్తీలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సదుపాయం వంటి అనేక సౌకర్యాలు, సదుపాయాలు సమకూర్చినట్లు గుర్తు చేశారు. శిథిలావస్థలకు చేరిన జేఎన్ఎన్‌యూఆర్ఎం ఇళ్ల మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. రాగద్వేషాలు, విభేదాలను వీడి బస్తీ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. త్వరలో బస్తీ ఎన్నికలు నిర్వహించుకోవాలని లేనిపక్షంలో తానే నిర్వహించాల్సి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు మల్లేష్, శివకుమార్, కోటి, పెంటమ్మ, అశోక్, మంజులా, కమలా పాల్గొన్నారు.

ఘనంగా అనంత పద్మనాభ స్వామి వ్రతం

కాచిగూడ: బర్కత్‌పురలోని మంత్రాలయ శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో గురువారం అనంత పద్మనాభ స్వామి వ్రత వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి విశేష పూజలు చేశారు. భక్తులు రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మఠం మేనేజర్ కె.రాఘవేందర్ రావు, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


ఘనంగా అనంత పద్మనాభ స్వామి వ్రతం

మతసామరస్యానికి ప్రతీక మిలాద్ ఉన్ నబీ

ముషీరాబాద్: మిలాద్ ఉన్ నబీ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గురువారం మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జునేద్ బాగ్దాదీ ఆధ్వర్యంలో భోలక్‌పూర్ డివిజన్‌లోని సిద్ధిక్ నగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముస్లింలతో కలిసి సామూహిక ప్రార్థన చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నియోజకవర్గంలో ప్రజలు ఐక్యమత్యంగా ఉంటూ పండుగలను కలిసిమెలిసి జరుపుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ యువజన విభాగం నగర నాయకులు ముఠా జైసింహ, భోలక్‌పూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.


భోలక్‌పూర్‌లో అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్


వైఎస్ఆర్ పార్కు వీధిలో ఏరులై పారుతున్న వరద నీరు

ముషీరాబాద్‌లో భారీ వర్షం

ముషీరాబాద్‌లో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వైఎస్ఆర్ పార్కు వీధి, రామాలయం వీధి, బాప్టిస్ట్ చర్చ్‌లైన్, పార్సిగుట్ట, బాపూజీ నగర్‌లలో భారీ వర్షపునీరు ఏరులై పారింది. వరద నీటి తాకిడికి గణేష్ నిమజ్జన ఊరేగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన డిజిటల్ లైట్ సామగ్రి పడిపోయింది. వరద నీటికి వాహనాలు సైతం కొట్టుకుపోయాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. –ముషీరాబాద్

విద్యార్థి జేఏసీ పునరుద్ధరణ

- 36 మందితో నూతన కార్యవర్గం

ఉస్మానియా యూనివర్సిటీ: తెలంగాణ విద్యార్థి జేఏసీ, ఓయూ విద్యార్థి జేఏసీలను పునరుద్ధరించారు. గురువారం ఓయూ గెస్ట్‌హౌస్‌లో జరిగిన సమావేశంలో టీఎస్ జాక్ చైర్మన్ రుద్రవరం లింగం స్వామి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులు శరత్, అధ్యక్షులు బద్రీ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నగేష్, వైస్ చైర్మన్లుగా గాదె వెంకట్, రమేష్, శేషు, పాపారావు, అశోక్‌నాయక్, రంజిత్, ఉపాధ్యక్షుడిగా వెంకట్, లెనిన్‌రాజు, విజయ్, సైదులు, అరుణ్‌కుమార్, అధికార ప్రతినిధులుగా నారాయణ, ఎం.రవి, ఓదెలు,జాన్, ప్రచార కార్యదర్శులు కృష్ణ, సహాయ కార్యదర్శి ఈశ్వర్, సెక్రెటరీగా నవీన్‌రాజు, న్యాయ సలహాదారుగా సురేష్ నియమితులయ్యారు. ఓయూ జేఏసీ అధ్యక్షులుగా దర్శన్, ఉపాధ్యక్షులుగా మాడవి అజయ్, పి.అజయ్, వంశీయాదవ్, అధికార ప్రతినిధులుగా సుమంత్, ఉదయ్, జనరల్ సెక్రెటరీలు అజయ్, శివ, మల్లేష్, ప్రచార కార్యదర్శులు ప్రశాంత్, సైదాబాబా నియమితులయ్యారు. రాబోవు ఎన్నికల్లో ఉద్యమ విద్యార్థి నేతలకు ప్రతి నుంచి 10 మందికి ఎమ్మెల్యే టికెట్లు, ఇతర పదవుల కోసం పోరాడతామని లింగస్వామి పేర్కొన్నారు.

టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ: టీఎస్‌పీఎస్సీని రద్దు చేయాలని వైఎస్ఆర్‌టీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు నాగరాజు డిమాండ్ చేశారు. గ్రూప్-1 రద్దుతో పాటు ఇతర ఉద్యోగాల నియామకాలు పారదర్శకంగా జరగాలంటే కొత్త బోర్డును ఏర్పాటు చేసి ఖాళీలను భర్తీ చేయాలన్నారు. టీఎస్‌పీఎస్సీ పై నిరుద్యోగులకు నమ్మకం కలగాలంటే చైర్మన్‌తో పాటు, ఇతర అధికారులు, సభ్యులను తొలగించి కొత్త వారిని నియమించాలన్నారు.

నేడు ఆయుష్మాన్ భవ హెల్త్ మేళా

లాలాపేట: ఆయుష్మాన్ భవ ప్రచార కార్యక్రమంలో భాగంగా లాలాపేటలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం హెల్త్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ హెల్త్ మేళాలలో గాంధీ మెడికల్ కళాశాల వైద్యులు పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తారన్నారు.

ముఖ్తార్ పాషాను ఆదర్శంగా తీసుకోవాలి

ముషీరాబాద్: ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్కే ముఖ్తార్ పాషా మూడో వర్ధంతి సభ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐఎఫ్‌టియూ జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్తార్ పాషా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగాల కార్మికులతో సంఘటిత కార్మికుల సమస్య పరిష్కారంలో సంఘాల నిర్మాణంలో కీలక భూమిక పోషించారన్నారు. ఆయన సేవలు చిర స్మరణీయమన్నారు. కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమాక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.గోవర్ధన్, ఐఎఫ్‌టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి శివబాబు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు

మోకుదెబ్బ 'గౌడ జన గర్జన' పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్

కాచిగూడ: గౌడ జన హక్కుల పోరాట సమితి, మోకుదెబ్బ రాష్ట్ర 3వ మహాసభల 'గౌడ జన గర్జన' పోస్టర్‌ను గురువారం డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులకు జనాభా ప్రాతిపదికన చట్ట సభల్లో, స్థానిక సంస్థల్లో వాటా కల్పించాలని, కల్లుగీత వృత్తిని ఆధునీకరించి గీత కార్పొరేషన్‌కు రూ.5వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 3న నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్‌కే కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే గౌడ జన గర్జన రాష్ట్ర మహాసభల్లో గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడిన మహాకవి జాషువా

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడిన మహాకవి గుర్రం జాషువా అని టీపీఎస్‌కే గౌరవ అధ్యక్షులు జి.రాములు అన్నారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం(టిపిఎస్‌కే) ఆధ్వర్యంలో గుర్రం జాషువా 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాములు మాట్లాడుతూ జాషువా రాసిన గబ్బిలం కవిత్వం ఎంతో చరిత్రను సృష్టించిందన్నారు. నాలుగు పడగల హైందవ విష సంస్కృతిపై నిప్పులు చెరిగిన మహాకవి అని కొనియాడారు. కార్యక్రమంలో టీపీఎస్‌కే అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు ఎం.వి.రమణ, జి.నరేష్, ఎం.సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


జాషువా ఆశయాలు కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న టీపీఎస్‌కే ప్రతినిధులు